

# హైదరాబాద్ వార్త

## కౌంటింగ్ నిర్వహణపై ఎన్నికల సిబ్బందికి శిక్షణ

### -హాజరైన జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్

**హైదరాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త:** జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికకు సంబంధించి నవంబర్ 14వ తేదీన నిర్వహించే ఎన్నికల కౌంటింగ్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో ఉప ఎన్నిక కౌం టింగ్ సూపర్ వైజర్ లు, కౌంటింగ్ అసిస్టెంట్‌లు, కౌంటింగ్ మైక్రో అబ్జర్వర్లకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహణ నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలను వివరించారు. కౌంటింగ్ సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి నవంబర్ 14 వ తేదీనగరంలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహిస్తారని తెలిపారు. కౌంటింగ్ లో నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎన్నికల నియమావళిపై రూపొందించిన మాన్యువల్ పై పూర్తి అవగాహనను ఏర్పరచుకొని పగడ్బందీగా పోస్టల్ బ్యాలెట్, ఈవిఎం లలోని ఓట్ల లెక్కింపు జరపాలన్నారు. ఈ నెల 13 వ తేదీన కౌంటింగ్ సిబ్బందికి మరోవిడత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. అంతకుముందు ఎన్నికల మాస్టర్ ట్రైనర్ లు కౌంటింగ్ విధానం, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమాల బాధ్యులు సునంద, మమత పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్.వి.కర్ణన్ తదితదరులు

# అన్నా మమ్మల్ని కూడా చూసుకో...

**-పనులు వదిలేసి మీకోసం ప్రచారం చేస్తున్నాం**
**-ఆర్థికంగా సర్దుబాటు చేయాలని కార్యకర్తల విన్నపాలు**
**-పార్టీలో చేరేవారికి డబ్బులిస్తున్నారు..మాపరిస్థితి ఏంటని ప్రశ్న**
**-ఎలక్షన్ దగ్గరపడుతుండటంతో మనసులో మాట చెబుతున్న లీడర్లు**
**-కొత్తకొత్త డిమాండ్లతో తలలుపట్టుకుంటున్న అభ్యర్థులు**



**హైదరాబాద్, నవంబరు 7,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓటింగ్ సమయం సమీపిస్తుంది...రెండురోజుల్లో ప్రచారం ముగియనుంది. అభ్యర్థులు ఇప్పటికే పోల్ మేనేజెమంట్ ఎలా చేయాలనే దానిపై అష్టకష్టాలు పడుతూ రాత్రింభవళ్లు శ్రమిస్తున్నారు. ఈనేపథ్యంలో బరిలో నిలిచిన అభ్యర్థులకు కిందిస్థాయి నేతల నుంచి వచ్చే డిమాండ్లు విని తల పట్టుకుంటున్నారు. రోజువారీ ఖర్చులు, ఉదయం, సాయంత్రం అన్నీ చూసుకుంటామని హామీ ఇస్తున్నా .."ఇంకాస్త" కావాలంటూ మనసులో మాట చెబుతున్నారు. బూత్ ఇంచార్జ్‌లుగాతమకు అప్పజెప్పాలని, పోలింగ్ ఏజెంట్లుగా తమకు అవకాశం ఇవ్వాలని కొందరు అడుగుతుండగా...తమకు చిన్నపాటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని కొంతసర్దుబాటు చేయాలని మరి కొందరు అడుగుతున్నారు ఇంకా అప్పులతో సమవతవుతున్నామని ఆదుకోవాలని ఇంకొందరు కోరుతున్నారు. తాజాగా బోరబండకు చెందిన ఓనాయకుడు పోటీ చేస్తున్న ప్రధాన పార్టీ అభ్యర్థితో ఓబస్తీ నాయకుడు తనకు రూ.3లక్షల అప్పు ఉందని ..కాస్త "సర్దుబాటు"చేస్తే మీవెంటే ఉంటానంటూ కోరాడు. అలాగే యూసఫ్ గూడలోని ఓబస్తీ లో ప్రతిపక్షపార్టీ చెందిన ఓనాయకుడు అక్కడికి ఇంచార్జ్‌గా వచ్చిన నేతతో బస్తీ మెుత్తం తనవెంటనే ఉంటుందని ఎదైనా మంచి చెడు ఉంటే తనకు అప్పజెప్పాలని..అధికార పార్టీనుంచి ఆఫర్లు వస్తున్నాయని మీరు 2లక్షలు ఇప్పిస్తే ఏటూ వెళ్లనని గత రెండుమూడురోజులుగా గుర్తుచేస్తుండటంతో సదరు ఇంచార్జ్ ఆనేతకు ఏం చెప్పాలో తెలియక సతమతమవుతున్నట్లు తెలుస్తుంది. ఇలా ప్రతి అభ్యర్థి ఒక్కరిద్దరికే ఈస్థాయిలో ముట్టజెబితే నియోజకవర్గంతా ఎంత ఖర్చు చేయాల్సి వస్తుందోనని అభ్యర్థులు సన్నిహితుల వద్ద వాపోతున్నారు.

### ప్రచారానికి వస్తే మా పనులేలా..

అభ్యర్థులకు ఎన్నికల ప్రచారంలో కాలనీలు, బస్తీల్లో ప్రతి ఒక్కర్నీ పేర్లతో పరిచయం చేసే ముఖ్య కార్యకర్తలు ఎంతో ముఖ్యం. ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలతో అభ్యర్థులకు పెద్దగా ఇబ్బంది లేకపోయినా కార్యకర్తలు, బూత్‌స్థాయి నేతలతో ఇబ్బంది వచ్చిపడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు కిందిస్థాయి నేతల్ని మచ్చిక చేసుకుంటున్నారు. వీరిలో ఎక్కువగా చిరువ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే కావడంతో పనులన్నీ మానుకొని ప్రచారానికి వస్తే ఇబ్బంది అవుతుందని తెగేసి చెబుతున్నారు. దీంతో అభ్యర్థులు అప్పటికప్పుడు ఎంతోకొంత ముట్టజెప్పిసర్దు బాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

### అభ్యర్థలకు తలనొప్పిగా బుజ్జగింపులు ..

కింది స్థాయిలో నేతల్నిబుజ్జగించడం అభ్యర్థులకు తల నొప్పిగా మారింది. ఎన్నికలకు ముందు పార్టీ మారిన వారు ఇరకాటంలో పడుతున్నారు. నిన్నకాక మొన్న వచ్చిన వాళ్లకు డబ్బులిచ్చి పార్టీలో చేర్చుకుంటున్నారు. మీకోసమే అన్ని వదిలేసి పనిచేస్తున్నాం..మముల్ని పట్టించుకోకుంటే ఎట్లా అని ప్రశ్నిస్తున్నారు. పార్టీ మారగానే అప్పటిదాకా తమ వెన్నంటే ఉన్నవారు ప్రత్యర్థులు అవుతుండగా ..ఇన్నాళ్లు ప్రత్యర్థులుగా ఉన్న వారు వెంట ఉన్నారు. "కళ్ల ముందు ఎమ్మెల్యే కుర్చీ "కదలాడఉతుంటే ఇన్నాళ్లు కొనసాగిన వైరాన్ని మర్చిపోవాలంటూ అప్యాయంగా మాట్లాడుతూ ఎంతోకొంత ముట్టజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా చోటా మోటా నేతలను తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.

## క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌పై నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం



**హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త**

క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్ల ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్నించారు. "బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు వీటన్నింటికీ బాధ్యులు కారా..? సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతే కానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి.. వారి ప్రాణాలను తీయకండి" అని ఎక్స్‌లో సజ్జనార్ పోస్టు పెట్టారు.

### సమస్త జాతిని ఏకం చేసిన వందేమాతరం: సిపి సజ్జనార్

బంజారాహిల్స్‌లోని ఐసీసీసీ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన వందేమాతరం గేయాలాపన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ పాల్గొన్నారు.వందేమాతరం గతం 150 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సమస్త జాతిని ఏకం చేసిన వందేమాతరం సమర నినాదానికి 150 ఏళ్ళు పూర్తయిందని తెలిపారు. ఈ గేయం ఉద్యమకారుల్లో ఉత్తేజాన్ని నింపిందని, సామాన్యులను సమరయోధులుగా మార్చిందని గుర్తుచేశారు. వందేమాతరం గేయ విలువను, స్ఫూర్తిని భవిష్య తరాలకు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ అడ్మిన్ పరిమళ హానా నూతన్,సీఏడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

**ఉప్పల్, నవంబరు 7 ప్రభాతవార్త :** అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఒక యువతి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ బీరప్పగడ్డకు చెందిన జంగ బాలు కుమార్తె జంగా శిరీష (21) చిన్న చిన్న పనులు చేసి జీవనం సాగిస్తుంది. అయితే గత కొంత కాలంగా కడుపునొప్పితో ఇబ్బంది పడుతోందని, శుక్రవారం దుయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతురాలి తండ్రి బాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్టీసి బస్సును ఢీకొట్టిన డిసిఎం



**అత్తాపూర్ నవంబరు7,ప్రభాతవార్త :** ఆర్టీసి బస్సును వెనక నుండి ఢీకొట్టిన ఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.శుక్రవారం ఉదయం షాద్‌నగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ఆరాంఘర్ సిగ్నల్ వద్ద నిలపగా వేగంగా దూసుకొచ్చిన డిసిఎం వెనుక నుంచి బస్సును ఢీకొట్టింది. దింతో ఒక్కసారిగా ప్రయాణికులు ఆందోళనకు గురైయ్యారు.కొందరు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లీయర్ చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## డాన్ బాస్కో ఆశ్రమం గేటు దూకి విద్యార్థి పరారు

**ఉప్పల్, నవంబరు 7 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని డాన్ బాస్కో నవజీవన్ పునరావాస పాఠశాలలో చదువుకుంటున్న ఒక బాలుడు గోడ దూకి పరారైన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహరాష్ట్ర నాందేడ్ ప్రాంతానికి చెందిన సాయి ప్రసాద్ కామె (11) అనే బాలుడు మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుతుండగా చైల్డ్ వెల్ఫేర్ అధికారులు పట్టుకుని రామంతాపూర్‌లోని డాన్ బాస్కో నవజీవన్ స్కూల్‌లో చేర్పించారు. స్కూల్‌లో చేరిన తర్వాత ఎవరు లేని సమయంలో గేటు దూకి పరారైనట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు ఉప్పల్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. స్కూల్ ఇంచార్జ్ తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు 44 శాతం ఫిట్మెంట్‌తో వేతన సవరణ అమలు చేయాలి

### తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.ఎస్.మూర్తి

**హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 44 శాతం ఫిట్మెంట్‌తో వేతన సవరణ అమలు చేయాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎస్.మూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీ వైద్య కళాశాలలో హేమలత అధ్యక్షత జరిగిన యూనియన్ జిల్లా సమావేశంలో మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2023 జులై నెల నుంచి అమలు కావాల్సిన పిఆర్‌సిని అమలు చేయాలని, 5 విడతల డిఎని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం,వేణుకుమార్ మాట్లాడుతూ వైద్య శాఖలో గత 60 సంవత్సరాలుగా గుర్తింపు పొందిన యూనియన్‌గా ఉద్యోగులకు ఎన్నో విజయాలను సాధించి పెట్టిందన్నారు. ఇటీవల కాలంలో కొంత మంది అధికారులు యూనియన్ నాయకులను మినహాయించకుండా బదిలీలు జరిపితే రాష్ట్ర హైకోర్టు జోక్యం చేసుకుని వాటిని రద్దు చేసి వారికి రక్షణ కల్పించాలని ఆదేశించిందని గుర్తు చేశారు. ఉస్మానియా వైద్యశాల నర్సింగ్ ఆఫీసర్ కె.సుశీల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పూర్వ పెన్షన్ విధానాన్ని పున:రుద్ధరించాలని, 317 జివొ ద్వారా ఇప్పటికి న్యాయం జరగని ఉద్యోగులను తక్షణమే అదుకోవాలని, మహిళా నర్సింగ్ ఆర్డర్లీలకు ఇస్తున్న అదనపు ఇంటి అద్దె అలవెన్స్ పురుషులకు కూడా చెల్లించాలని, టివివిపిలో అసిస్టెంట్ కమిషనర్ (నర్సింగ్) పోస్టును తక్షణమే భర్తీ చేయాలని కోరారు. యూనియన్ నగర కార్యదర్శి జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ ఉద్యోగులకు ల్యాబ్‌లో ఇన్ సర్వీస్ శిక్షణ ఇవ్వాలని, ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసిన నర్సింగ్ డైరెక్టరేట్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు రాజు, ఫరూక్, భూమయ్య, లక్ష్మీపతి, రాఘవేంద్ర, సాజిద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిపక్షాలకు ప్రజలే బుద్ధి చెబుతారు : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**జూబ్లీహిల్స్, నవంబరు 7, ప్రభాతవార్త:** ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా జూబ్లీహిల్స్ లోఎగిరేది కాంగ్రెస్ జెండానే అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఓటర్లు బీజేపీ, బీఆర్ఎస్‌కు గట్టిగుణపాఠం చెబుతారన్నారు. సోమాజీగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా శుక్రవా రం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓటర్లను అప్యాయంగా పలుకరించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ హైదరాబాద్ మహా నగరా భివృద్ధిని గాలికొది లేసిందని విమర్శించారు. కొన్ని ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లను చూపించి నగరాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేశామంటూ గొప్పలు చెప్పుకున్నారన్నారు. నగరాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం మాపై దుష్ప్రచారం చేస్తున్నా యని మండిపడ్డారు. తమకు అవకాశమిచ్చిన తెలంగాణ ప్రజల ఆశలు, భావితరాల ఆకాంక్షలే అజెండాగా అత్యంత పారదర్శకతతో కూడిన పాలనను తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి నిరంతరం పాటు పడుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లను కోరారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞ ప్తి చేశారు. స్థానిక సమస్యలపై అవగాహన ఉండి, నిరంతరం నియోజకవర్గ ప్రజల కోసం నిరం తరం తపించే నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని నింపిన వందేమాతరం గీతం



హన్‌మాన్ వ్యాయంశాల సమీపంలో ఏర్పాటు చేసిన వందేమాతరం గీతం కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మన్, బిజెపి తెలంగాణఅధ్యక్షులు రామచంద్రరావు,ఎం.పి డి.కె.అరుణలు

**గోషామహల్,నవంబర్ 7ప్రభాతవార్త:** బంకిం చంద్ర చటర్జీ రాసిన వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ బిజెపిపర్యవేక్షణలో శుక్రవారం గొల్కొండ జిల్లా బిజెపి ఆద్వర్యంలో శుక్రవారం గోషామహల్ నియోజకవర్గంపరిధిలోని గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని హన్‌మాన్ వ్యాయంశాల సమీపంలో ఏర్పాటు చేసిన సామూహికవందే మాతరం గీతం గేయాలపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి,తెలంగాణ బిజెపిరాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,రాజ్యసభసభ్యులు డాక్టర్ కె.లక్ష్మన్, ఎంపి డి.కె.అరుణ,గోల్కొండజిల్లా బిజెపి అధ్యక్షులు టి.ఉమామహేంద్ర,వందేమాతరం కన్వీనర్, బిజెపి నాయకులు ఓం ప్రకాష్ బిస్వా,మాజీ శాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్,కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా,బిజెపినాయకులు కొప్పులబాషా,టి.కూనల్‌రావు,జొన్నకంటి మధులతోపాటు వివిధ డివిజన్ల అధ్యక్షులు,కార్యదర్శులు వందలాది మంది పాల్గొన్ని జాతీయ గీతమైన వందేమాతరం గేయాలపాన చేశారు.అంతకు ముందు వారు మాట్లాడుతూ వందే మాతరం స్వాతంత్ర ఉద్యమంలో యావత్ భారత్ దేశానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు.వందే మాతరం150 సంవత్సరాల సందర్భంగా నేటి యువత వందే మాతరం గీతాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలాపన ద్వారా మన జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. బంకిం చంద్ర చటర్జీ రచించిన జాతీయ గేయం వందేమాతరం యావత్ దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించిందన్నారు.స్వాతంత్ర సంగ్రామంలో సమరయోధులకు ఊపిరిగా,స్వాతంత్ర భారత దేశంలో జాతీయ గేయంగా ఆజరామర కీర్తిని పొందిన గేయం వందేమాతరమన్నారు.

వందేమాతరం 150 సంవత్సరాల పురస్కరించుకున్న సందర్భంగా ప్రతి భారతీయుడికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వందలాదిమంది పాల్గొన్నారు.

# చెరువును కాపాడారు.. ముప్పు తప్పించారు

## హైడ్రాకు మద్దతుగా ర్యాలీలు




ముషీరాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కాలనీవాసులు

**హైదరాబాద్,నవంబర్ 7,ప్రభాతవార్త:** మా చెరువు కాపాడారు అంటూ కొన్ని కాలనీల ప్రజలు, మాకు వరద ముప్పు తప్పించారని మరి కొన్ని కాలనీల నివాసితులు హైడ్రాకు అభినందనలు తెలిపారు. భవిష్యత్ తరాలకు బాటలు వేస్తున్న హైడ్రాకు పలు కాలనీల ప్రజలు బాసట గా నిలిచారు. హైడ్రా వచ్చింది మా కష్టాలు తీర్చిందంటూ పలువురు సంతృప్తి వ్యక్తం చేశారు. వరద కష్టాలను తాము నేరుగా చూశాం.. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే ఆ సమస్యను పరిష్కరించిన తీరును కూడా గమనించాం.. దశాబ్దాల సమస్యకు ఇంత త్వరగా పరిష్కారం దొరుకుతుందని తాము ఊహించలేదంటూ పలువురు హైడ్రాకు అభినందనలు తెలిపారు. ర్యాలీలు తీసి, హైడ్రాకు అభినందనలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. బాగ్‌లింగంపల్లి శ్రీరాంనగర్ బస్తీ కష్టాలు వర్ణనాతీతం.. 5 సెంటీమీటర్ల వర్షం పడితే ఈ బస్తీని వరద ముంచెత్తుతుంది. నడుం లోతు నీటిలో ఇళ్లకు చేరడం గగనం. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే వచ్చి హుస్సేన్ సాగర్ ప్రధాన వరద కాలువకు అనుసంధానం చేయడంతో సమస్య పరిష్కారమైంది. ఇక్కడ స్థానిక ప్రజాప్రతినిధి వరద కాలువను ఆక్రమించి మళ్లించడం వల్లే ఈ సమస్య తలెత్తిందనగానే వెంటనే ఆ సమస్యను పరిష్కరించిన హైడ్రాకు ధన్యవాదాలంటూ ర్యాలీ నిర్వహించి మద్దతు పలికారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూముకుంట మున్సిపాలిటీ దేవరయాంజల్ విలేజ్‌లోని తురకవాణికుంట నుంచి దేవరయాంజల్ చెరువుకు వెళ్లే వరద కాలువ 6 మీటర్ల వెడల్పుతో ఉంటుంది. అక్కడ కొంతమంది ఆ నాలాను కేవలం 2 ఫీట్ల పైపులైను వేసి మిగతా భూమిని కబ్జా చేయడంతో తమ ప్రాంతాలన్నీ నీట మునుగుతున్నాయని హైడ్రాకు ఫిర్యాదు చేశాం. నెల రోజుల్లో సమస్యను పరిష్కరించిన హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముష్కిన్ చెరువును కాపాడిన హైడ్రాకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఉదయం ర్యాలీలు నిర్వహించి హైడ్రాకు మద్దతు తెలిపారు. అభివృద్ధి పేరిట చెరువు ముష్కిన్ చెరువు నీగిలి పరిధిలో మట్టి పోసి బండ్ నిర్మాణం చేపట్టడంతో సరస్సు సహజ ప్రవాహం ఆగిపోగా, చెరువు నీరు కాలుష్యానికి గురైంది. సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ముష్కిన్ చెరువు మత్స్యకారుల జీవనాధారంగా ఉండేది. వారు తరతరాలుగా ఇక్కడ చేపల వేట చేసేవారు. ఆ కాలంలో వారి కుటుంబాలు కూడా ఈ సరస్సు నీటినే తాగేవారు. కానీ ఇటీవల కాలంలో సరస్సు కాలుష్యానికి గురై జీవవైవిధ్యం కోల్పోయింది. మా ఫిర్యాదుతో హైడ్రా అధికారులు వెంటనే స్పందించి, నీగిలి పరిధిలో పోసిన మట్టిని పూర్తిగా తొలగించారు. చెరువు సహజ పరిమాణం పునరుద్ధరించడంతో సరస్సు తిరిగి తన పాత అందాన్ని సంతరించుకుంది. మాకెంతో ఆనందంగా ఉంది.. చెరువును కాపాడిన హైడ్రాకు కృతజ్ఞతలంటూ మత్స్యకారులు, స్థానికులు హైడ్రా చర్యలను అభి నందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి నీటి వనరులను రక్షించాలనే తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ వర్శిటీలో ఓటర్ అవగాహన




ఓటరు అవగాహనపై ర్యాలీ నిర్వహిస్తున్న వర్సిటీ ఆచార్యులు, ఉద్యోగులు, సిబ్బంది.

**జూబ్లీహిల్స్, నవంబరు 7, ప్రభాతవార్త:** ఎన్నికలపై ఓటర్లను చైతన్య పర్చడం అనే అంశంపై శుక్రవారం ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని డా. బి. ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ఎలక్షన్ వాచ్ కమిటీ(ఇండియా) జాతీయ అధ్యక్షులు డా. బి.కేశవులు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ అచార్య జి. పుష్పాచక్రపాణి ఉద్యోగులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. బాధ్యత గల ఓటర్ ఎట్టి పరిస్థితుల్లో ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కారని, కుల, ప్రాంత, మత, లింగ, భాషా బేధం లేకుండా, ప్రజాస్వామ్య యుతంగా రాజ్యంగ హక్కుగా సిద్ధించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అన్ని విభాగాల డైరెక్టర్లు, డీన్లు, బోధన మరియు బోధనేతర సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం విశ్వవిద్యాలయంలో ఉద్యోగులంతా ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తామని నినాదాలు చేశారు.

## కెటిఆర్‌ను కలిసిన మహేంద్ర సంఘం ప్రతినిధులు



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ను కలిసిన మహేంద్ర సంఘ జంట నగరాల అధ్యక్షుడు రేషం మల్లేష్ తదితరులు

**చిక్కడపల్లి నవంబర్ 7,ప్రభాతావార్త :** జంట నగరాల మహేంద్ర సంఘం అధ్యక్షులు రేషం మల్లేష్ ఆధ్వర్యంలో ప్రతినిధు బృందం శుక్రవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. 11 న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఆ నియోజకవర్గంలోని మహేంద్ర లంతా మద్దతు బి ఆర్ ఎస్ పార్టీ కే ఉంటుందని కేటీఆర్ కు భరోసా ఇచ్చారు. జిహెచ్ ఎం సి పూర్వ స్టాండింగ్ కమిటీ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గం గురుమూర్తి, రామ్ కుమార్ ,నర్సింగ్ రావు, సతీష్ ,ప్రసాద్ ,ఆర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### మహిళల సాధికారత క్రీడలలో మహిళా భాగస్వామ్యం అవసరం

**చిక్కడపల్లి నవంబర్ 7 (ప్రభాతావార్త):** మహిళల సాధికారత క్రీడలలో మహిళా భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా తమ లక్ష్యాల కు ప్రేరణ ఇవ్వడంపై దృష్టి ఉంతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం క్రీడలు, విశ్రాంతి జీవనోపాధి అవకాశాలను కలుపుకొని మిశ్రమ వినియోగ అభివృద్ధిని సృష్టించడానికి ఒమాక్స్ వంటి సంస్థలు ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ప్రధానంగా , మెరుగైన క్రీడా సౌకర్యాల ప్రయోజనాలు ఉన్నత క్రీడాకారులకు మాత్రమే కాకుండా మొత్తం సమాజానికి విస్తరిస్తాయని నిర్ధారిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే సమాజ అభివృద్ధి, ఆర్థిక అవకాశాలు దేశ నిర్మాణంలో క్రీడలు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కీలక పాత్రపై తన నమ్మకాన్ని ప్రతిబింబిస్తూ, ఓమాక్స్ భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను తన బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్నారన్నారు.

### చిక్కడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు



చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాల సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాల సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి శ్రీనాథ్ గౌడ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు తీర్థ ప్రసాదాలను అందించారు.

## విఠోభా మందిరంలో పలువురు పూజలు



పూజలు చేసిన కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్,ఆలయ కమిటి ప్రతినిధులు,మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్తలు

**అఫ్జల్‌గంజ్,నవంబర్ 7 ప్రభాతవార్త:** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని జంగల్ విఠోభా దేవాలయంలో ప్రత్యేక పూజ కార్య క్రమాలను నిర్వహించారు.ప్రత్యేక పూజలను చేశారు. శ్రద్దలతో నిర్వహించారు.పూజలకు ఆలయ కమిటి నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ విఠలేశ్వర బాల భక్తసమాజ్ చైర్మన్ కార్పొరేటర్ గొంటి శంకర్ యాదవ్,అధ్యక్షులు వి.కిషన్‌యాదవ్,ఆలయ పూజారి రాజుమహారాజ్,ప్రధాన కార్యదర్శి పి.మాణిక్‌రావు, వి.పాండుయాదవ్, బోయిని వెంకటేష్‌యాదవ్,రఘునందన్‌యాదవ్, శ్యామ్‌యాదవ్, రమేష్‌యాదవ్‌లతోపాటు వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.కాగా కార్తీకమాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం గోషామహల్ నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలను చేశారు.ఆలయాలను విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా ఆలకరించారు.ఆలయాల్లో అంకుట్ అన్నదానం, ప్రసాదాలను అందచేశారు.

## 8న కూచిపూడి నృత్యం, సినీ గీతాలు

**చిక్కడపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త):** ది కాస్మోపాలిటన్ ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్ (సిఈసిఏ) స్వర్ణోత్సవం సందర్భంగా అనన్య మానస కూచిపూడి నృత్యం, సినీ గీతాలు, మాజిక్ షో ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు అనిల్ వివరించారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో నవంబర్ 8వ తేదీన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ ఎలెక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, కేంద్ర ప్రభుత్వ విశ్రాంత కార్యదర్శి ఎం గోపాలకృష్ణ, తెలంగాణ రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ సభ్యుడు టి వివేక్ తదితరులు పాల్గొంటారన్నారు.

# ఘనంగా వందేమాతరం గీతం ఉత్సవాలు



రైల్వే ఆర్.పి.ఎఫ్‌లో ఘనంగా వందే మాతరం వేడుకల్లో పాల్గొన్న ఐపిఎఫ్ అధికారులు సరస్వత్, వెంకట్ రెడ్డి తదితరులు



వందేమాతరం గీతాలాపనలో పాల్గొన్న వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి, చిత్రంలో వర్సిటీ ఆచార్యులు, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.




బోయిన్‌పల్లి ఎన్.ఐ.ఎం.హెచ్‌లో ఘనంగా వందే మాతరం వేడుకలు



వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వందేమాతరం గీతాన్ని అలపిస్తున్న రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ,ఇతర అధికారులు

**ఆర్.పి.ఎఫ్‌లో కార్యాలయంలో**

**కంటోన్మెంట్,నవంబర్ 7 ప్రభాతవార్త:** వందే మాతరం గీతం 150 వసంతాలను పురస్కరించుకొని శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ ఆర్.పి.ఎఫ్. కార్యాలయంలో నిర్వహించిన వందే మాతరం గీతాలాపన కార్యక్రమానికి దక్షిణ మధ్య రైల్వే ఐపి.ఎఫ్.అధికారి బి.ఎస్.సరస్వత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బంకించంద్ర చటర్జీ వందేమాతరం గీతంను, పింగళి వెంకయ్య మూడు రంగుల జెండా, రవీంద్రనాథ్ ఠాకూర్‌లు జనగణమన దేశ ప్రజలకు అందించారన్నారు. పరాయి పాలన కింద నలిగి పోతున్న జాతిని ఏకం చేయడానికి అవి ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి.ఎఫ్.ఎస్ఐ వెంకట్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

**ఎన్.ఐ.ఎం.హెచ్‌లో**

వందే మాతర గీతం 150 వసంతాలను పూర్తి చేసుకున్న నేపథ్యంలో శుక్రవారం సికింద్రాబాద్ న్యూ బోయిన్‌పల్లి మనో వికాస్ నగర్‌లోని జాతీయ మానసిక దివ్యాంగుల సాధికారత సంస్థ (ఎన్.ఐ.ఎం.హెచ్) ఆవరణలో వందే మాతర గీతం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో వెయ్యి మంది విద్యార్థులతో ఎన్.ఐఎం.హెచ్ నుంచి బోయిన్‌పల్లి మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి వందే మాతరం గేయాలాపన చేశారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వందే మాతరం గీత రచనపై న్యూ ఢిల్లీలో చేసిన ప్రసంగాన్ని ప్రత్యేక ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రావన్‌రెడ్డి, గణేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ వర్సిటీలో**

**జూబ్లీహిల్స్, నవంబరు 7, ప్రభాతవార్త:** డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో శుక్రవారం వందేమాతరం గీతం సామూహిక ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలయిన సందర్భంగా ఈ ఉత్సవాన్ని విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగం ఆన్‌లైన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయగా, ఉద్యోగులంతా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్లలో వీక్షించారు. అనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య. ఘంటా చక్రపాణి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం దేశంలోని భిన్న ప్రాంతాల సంస్కృతి సంప్రాదాయాలు, ప్రజల జీవన స్థితి గతులు కళ్ళకు కట్టేలా బకించంద్ర చటర్జీ వందేమాతరం గేయాన్ని రచించారన్నారు. వందేమాతరం గేయం గొప్పతనాన్ని, దేశ ప్రజల మధ్య ఐఖ్యతను ఏ విధంగా పెంపొందిస్తుందో ఆయన తెలిపారు. కార్యక్రమంలో అన్ని విభాగాల డైరెక్ట ర్లు, డీన్లు, బోధన మరియు బోధనేతర సంఘాల ప్రతి నిధులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం, ఉద్యో గులు పాల్గొన్నారు.

**వ్యవసాయ విశ్వవిద్యాలయంలో**

**అత్తాపూర్ నవంబరు 7, ప్రభాతవార్త :** 150 సంవత్సరాల వందేమాతరం వేడుకలు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన ఈ వేడుకల్లో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా వందేమాతర గీత ప్రాముఖ్యాన్ని స్వతంత్ర సమరంలో ఈ గీతం జాతిని జాగృతం చేసిన చరిత్రని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ వివరించారు.

## దేశ వ్యాప్తంగా క్యాన్సర్ చికిత్స సౌకర్యాల విస్తరణకు పెద్దపీట

**-మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**



జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ గవర్నర్ దత్తన్న

**గన్‌ఫౌండ్రి,నవంబర్ 7ప్రభాతవార్త:** క్యాన్సర్‌పై భయం కాకుండా అవగాహన పెంచుకోవడం అత్యంతఅవసరమని,సమయానికి గుర్తించి చికిత్స ప్రారంభిస్తే క్యాన్సర్‌ను జయించవచ్చునని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు.జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా బండారువైష్ణవ్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోఠిలోని ఐఎంఎ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగాక్యాన్సర్ చికిత్సా సౌకర్యాల విస్తరణకు పెద్దపీట వేస్తుందన్నారు.గత బడ్జెట్‌లో దాదాపుగా ఒక లక్షకోట్ల రూపాయలను వైద్యరంగానికి కేటాయించిందన్నారు. దేశంలో అన్ని జిల్లాలో క్యాన్సర్ డే కేర్‌సెంటర్స్‌ని ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఉన్నారన్నారు.క్యాన్సర్ ట్రిట్మెంట్‌లో ఉపయోగించేదాదాపు36 ఔషదాలకు కస్టమ్ డ్యూటి మినహాయించారన్నారు.ఆయుష్మాన్ భారత్-ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన ద్వారా లక్షలాది పేద కుటుంబాలు ఉచితంగా క్యాన్సర్ చికిత్స పొందుతున్నారన్నారు.జిల్లా స్థాయిలో డేకేర్ సెంటర్లు,ఎన్‌సిడి క్లీనిక్‌లు ఏర్పాటు చేయడం, సరసమైనధరలకు ఔషదాలు అందించేందుకు ప్రధాని జన ఔషద్ కేంద్రాలు అందుబాటులోకి తెలిచినట్లు తెలిపారు.ప్రతి కుటుంబం ఆరోగ్య, పరీక్షలు చేయించుకోవాలని,పోగాకు,గుట్కా,వంటి ఆలవాట్లనుపూర్తిగా మానుకోవాలన్నారు.ఫౌండేషన్ ద్వారా నెల రోజుల పాటు ఉచితంగా ఆరోగ్య పరీక్షా కేంద్రాలు,శిభిరాల ద్వారా అవగాహన,ర్యాలీలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో వైద్యులు,సామాజిక సేవకులు, విద్యార్థులు,స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## వైభవంగా "వందేమాతరం" 150వ వార్షిక వేడుకలు



బండ్లగూడ జాగీర్ కార్యాలయంలో వందే మాతరం 150.వ,రోజు వేడుకలను జరుపుకుంటున్న ఉద్యోగుల దృశ్యం



కిస్మత్‌పూర్‌లో వందేమాతరంను ఆలపిస్తున్న సీనియర్ సిటీజన్ల దృశ్యం

**నార్సింగి, నవంబర్ 7 ప్రభాతవార్త :** గండిపేట మండలంలో స్వాతంత్ర్యోద్యమ గీతం "వందేమాతరం" 150.వ,వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్ శరత్ చంద్ర, కార్యాలయంలోని 50.మంది ఉద్యోగులు వందే మాతరం గీతాన్ని పాడి ఆనందపరవశులయ్యారు. అలాగే నార్సింగి మున్సిపాలిటీలో కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి, మేనేజర్ నాగేంద్రబాబు, ఉద్యోగులు, సిబ్బంది, మణికొండ మున్సిపాలిటీలో కమీషనర్ ప్రదీప్ కుమార్ ఉద్యోగులు, సిబ్బంది అందరూ కలిసి వందేమాతర వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. కిస్మత్‌పూర్ గ్రామంలో సీనియర్ సిటీజన్లు అతా కలిసి ఒక వద్దకు చేరి వందేమాతరం గీతాన్ని ఆలపించి మురిసిపోయారు. వందేమాతరం పాడితే మా ఒంటిపై ఉన్న రోమాలన్నీ నిక్కబొడుచుకుంటాయని సీనియర్ సిటీజన్లు పేర్కొన్నారు. వందే మాతరం... వందే మాతరం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్లు కృష్ణ మోహన్‌రెడ్డి, శరత్‌చంద్ర, ప్రదీప్ కుమార్‌లు మాట్లాడుతూ వందేమాతరం నినాదంతోనే భారతీయులంతా ఏకతాటిపైకి చేరారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కొదమ సింహాల్లా దూకారన్నారు. నాడు అన్ని వర్గాల వారిని రవీంద్రనాథ్ ఠాకూర్ రచించిన వందే మాతరం గీతమే ఐక్యంగా ఉద్యమించేలా చేసిందన్నారు. పదేళ్ల నుంచి పండు ముదుసలి వాళ్ల వరకు అందరూ వందేమాతరం అంటూ ఆంగ్లేయుల వలస పాలనకు విరుద్ధంగా ఉద్యమించారని గుర్తు చేశారు. వందేమాతరం అంటే ఆనాడు ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేవని, ఎక్కడ వందేమాతరం నినాదం వస్తే అటువైపు వెళ్లేందుకు తెల్లవారు భయపడిపోయారని తెలిపారు. వందేమాతరం నినాదం, గీతం ఆనాడు ఆసేతు హిమాచలం వరకున్న కోట్లాది మంది భారతీయులందరిని ఏకం చేసిందని వివరించారు. మొత్తంమ్మీద శుక్రవారం వందేమారతం గీతం, నినాదం మళ్లీ ప్రజలందరూ ఆలపించడం ఆనందంగా ఉందని సీనియర్ సిటిజన్లు పేర్కొన్నారు.

## వ్యాధుల నివారణ కోసం పశువులకు టీకాలు వేయాలి



**అత్తాపూర్ నవంబరు 7, ప్రభాతవార్త :** పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్య జీవసాంకేతిక విజ్ఞానశాస్త్ర విభాగం, భారత పశువైద్య మండలి మంజూరు చేసిన పరిశోధన పథకంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని ప్రాథమిక పశువైద్యశాల, జూలూరు, కాట్రాయిపల్లి మరియు పెద్దగూడెం గ్రామాలలో మెగా పశువైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డా.గోపి, ఐ.ఏ.ఎస్ హాజరై ప్రాణాంతక వ్యాధుల నివారణకు పశువులకు టీకాలు వేయడం ఎంత ముఖ్యమో వివరించారు. విశ్వవిద్యాలయం గ్రామాలను దత్తత తీసుకోవాలన్న ప్రతిపాదనపై స్పందిస్తూ ఇది చాలా మంచి ఆలోచన అని అభినందించారు. అలాగే పశువుల మేత విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేసి, రైతులు వాటిని ఉపయోగించి పశుగ్రాసాల సాగును చేపట్టాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో రైతులకు వారి పశువుల కొరకు ఔషధాలు, నేపియర్ గడ్డి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డా. జానయ్య రైతులు అనుసరిస్తున్న మంచి నిర్వహణ పద్ధతులను ప్రశంసిస్తూ, ఈ ప్రాంతంలో పప్పు జాతి పశుగ్రాసాలను మేతలో అందించకపోవడం వల్ల పశువులలో పోషక లోపాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్, డా.ఉదయ్ కుమార్ ,ముఖ్య అతిథి కృతజ్ఞతలు తెలుపుతూ పశువుల గర్భాశయ సంబంధిత సమస్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పశువుల గర్భాశయం చాలా సున్నితమైనదని పేర్కొని రైతులు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్ల సలహాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్, డా. మాధురి సభలో పాల్గొన్న అందరికీ స్వాగతం పలికారు.భవిష్యత్తులో ఈ గ్రామాన్ని దత్తత తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి డా. రమణ రెడ్డి స్వదేశీ జాతుల పశువుల పెంపకంపై రైతుల్లో పెరుగుతున్న ఆసక్తిని అలాగే యువత వ్యవసాయం మరియు పశుపోషణ రంగంలోకి అడుగుపెడుతున్న సానుకూల మార్పును ప్రస్తావించారు.పరిశోధన పథకం నిర్వాహకురాలు డా. కళ్యాణి ఈ కార్యక్రమాన్ని సమన్వయ పరిచారు.ఈ శిబిరంలో విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ విభాగాల ప్రొఫెసర్లు, జూనియర్ డాక్టర్లు మరియు పీ. జీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా రైతులకు వివిధ పశువైద్య సేవలు అందించబడినాయి. జూలూరు, కాట్రాయిపల్లి, పెద్దగూడెం గ్రామాలలో కలిపి మొత్తం 354 జంతువులకు సేవలను అందించారు. వాటిలో 191 జంతువులకు కృమినాశక మందులు వేయబడగా, 6 కృత్రిమ గర్భాధారణలు చేయబడ్డాయి. అదేవిధంగా 42 గర్భనిర్ధారణలు నిర్వహించబడినాయి మరియు 6 శస్త్రచికిత్సలు చేయబడ్డాయి. ఇతర రోగాల చికిత్సల కింద మొత్తం 90 జంతువులకు వివిధ వైద్య సేవలు అందించబడినాయి. అదనంగా, జూలూరు గ్రామంలో 19 జంతువులకు ఎఫ్.ఎం.డి.టీకాలు వేశారు.

## బాలోత్సవాలు జ్ఞాన వికాస దీపాలు



కార్యక్రమంలో పాల్గొన్న సైకియాట్రిస్టు, కౌన్సిలర్, పిల్లల సుధీర్ సంద్ర

**చిక్కడపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త):** బాలోత్సవాలు జ్ఞాన వికాస దీపాలుగా గత ఐదు సంవత్సరాలుగా వెలుగునుందుతున్నాయని సైకియాట్రిస్టు, కౌన్సిలర్, పిల్లల సుధీర్ సంద్ర అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రాంగణం బాగ్లింగంపల్లిలో జరిగిన తెలంగాణ బాలోత్సవం "5వ పిల్లల జాతర" కార్యక్రమంలో సుధీర్ సంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాలోత్సవం వేలాది చిన్నారుల ఒక్క స్నేహ సంఘము భవిష్యత్తుపై ఒక కొత్త ఆశలు మోసుకెళ్తుందని, జాతి భవితకైనా భాష మనుగడకైనా పిల్లలే ఆశా దీపాలు అని తెలిపారు. పిల్లల మార్కులతో కొలువలేము, మూస వార్షిక పరీక్షలతో జత కట్టలేమన్నారు. కుంచతో అద్భుత విన్యాసాలు చేశారు. పద్యాల వల్లె వేశారు. మట్టితో బొమ్మలు చేశారు. చిత్తు పేపర్లతో అద్భుతమైన క్రాఫ్ట్ బొమ్మలు వేశారు. జానపదం మా ప్రాణపదమంటూ ఎగిరి గంతులేశారు. శాస్త్రీయ నృత్యాలతో పిల్లలు నాట్య మయూరాలుగా మారిపోయారు. మొత్తంగా పిల్లల్ని పెద్దలు పిల్లల్ని చూసినప్పుడు మంత్రముగ్దులయ్యేలా వాళ్ళ ప్రదర్శనలు అన్నీ ఆకట్టుకున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమాలు ముగింపు సభలో భాగంగా తెలంగాణ బాలోత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గోపతి వెంకటేశ్వర్లు, ఎన్. సోమయ్య మాట్లాడుతూ పసిపిల్లల్లో నిగూడంగా దాగిన సృజనను వెలికి తీసే ఒక ప్రయత్నం 5 ఏళ్లుగా జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా కల్చరల్ మరియు అకాడమిక్ గా 18 ఈవెంట్లతో అలరించిన చేసారు. కథ, కవిత్వం, ఏకపాత్రాభినయం, దాండియా, జానపద గేయాలపన, జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యం, చిత్రలేఖనం, మట్టి బొమ్మలు, వివిధ రకాల శాస్త్రీయ ప్రయోగాలు... వంటివి విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి బాగా ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి భాషా సాంస్కృతిక శాఖ, ఎల్ఐసి, భారత్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్, ఎస్.సిసిఎల్, సంస్థల సహకారం అందించారని తెలిపారు.

## వేణుమాధవ్, పట్టాభిరామ్‌లు అజరామరులు

**-ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్**



సత్కారగ్రహీత కళాకారులతో జస్టిస్ బి.కృష్ణమోహన్, రమణాచారి, రఘురామ్, నేరెళ్లశోభ తదితర అతిథులు

**రవీంద్రభారతి, నవంబరు 7 ప్రభాతవార్త :** నేరెళ్ల వేణుమాధవ్ ప్రపంచఖ్యాతిగాంచిన మిమిక్రీ కళాకారుడని, ఆయన భారతీయుడు తెలుగువాడవ్వడం మన అదృష్టమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. బహుభాషల్లో మిమిక్రీ ప్రదర్శించడం, పద్మశ్రీ, కళాప్రపూర్ణ తదితర ప్రతిష్టాత్మక అవార్డులు పొందడం, అన్నింటికీమించి తిరుమలలో స్వామి వారి ముందు గజారోహణం పొందడం ఉన్నత శిఖరాల అధిరోహణలకు తార్కాణమన్నారు. తెలుగు విశ్వవిద్యాలయంలో మిమిక్రీ డిప్లొమా కోర్సును ఏర్పాటు చేశారన్నారు. అలాగే బి.వి.పట్టాభిరామ్ ఒక హిప్నాటిస్ట్, మిజీషియన్, కౌన్సిలర్, సైకాలజిస్టుగా పేరుప్రఖ్యాతులు గడించి సమాజసేవ చేశారన్నారు. ఇంతగా సమాజసేవకు అంకితమైన వేణుమాధవ్, పట్టాభిరామ్‌లు అజరామరులని, ప్రతీకళాకారుడి మధ్య సజీవంగా ఉంటారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ప్రముఖ సంస్థలు కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కిన్నెర 48వ వార్షిక వారోత్సవాల్లో భాగంగా 3రోజుల మాయావినోదం; నాటకోత్సవాలు శుక్రవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ విశిష్ట అతిథులు నేరెళ్ళ శోభా వేణుమాధవ్, జయ పట్టాభిరామ్; గౌరవ అతిథులు డా. బిఎన్ఎస్.కుమార్, ఎస్.శివారెడ్డి, మర్రి రమేష్, కె.కళాధర్ సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి మాయావినోదం-నాటకోత్సవాలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. కిన్నెర 1977లో ప్రారంభింపబడి 48యేళ్లుగా సాహిత్య, సాంస్కృతికరంగాల్లో చేస్తున్న సేవలు ఎనలేనివని అధ్యక్షోపన్యాసంలో డా. కె.వి.రమణాచారి ప్రశంసించారు. మద్దాళి రఘురామ్ స్వాగతోపన్యాసంలో తమ కిన్నెర సంస్థ 47ఏళ్ల సాహితీ సాంస్కృతిక ప్రస్థానంలో కళాసేవ, కళాకారుల ప్రోత్సాహంలో నిర్వహించిన వందలాది వైవిధ్య కార్యక్రమాలను వివరించారు. మాయావినోదంలో భాగంగా ఎల్.వెంకటేశ్వర్లు మహిళాకంఠ అనుకరణతో భానుమతి ఆలపించిన శరణం నీదివ్య శరణం సంప్రదాయగీతంతో ప్రారంభించగా మనోజ్‌కుమార్, మల్లంరమేష్, రాంపల్లి సదాశివ, ఎం.సంతోష్‌కుమార్, రాము, దోనాల్దక్ సతీష్, శివభవిరి, రాంబాబు, సుధాకర్, ఎ.రాజ్‌కుమార్‌లచే మిమిక్రీ; క్రాంతికార్, కళ్యాణ్, ఉదయ్‌భాస్కర్, డా. రమ్యశ్రీ, వసంత్ రామదుగులచే ఫాస్ట్ మేజిక్; జి.రఘుబాబు, చైతన్యనాస్తిక్, ఎస్.ప్రవీణ్, శ్రీకాంత్, ఎల్.ఆంజనేయులులచే ఫ్లాష్ మేజిక్, బండారు కరుణాకర్‌చే మైమ్ ప్రదర్శనలు అద్భుతంగా జరిగి విచ్చేసిన అశేష ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించి ఆనందింపజేసి ప్రశంసలు అందుకున్నారు. చివరిగా జస్టిస్ బి.కృష్ణమోహన్, రమణాచారి తదితర అతిథుల చేతులమీదుగా కళాకారులను ఘనంగా సత్కరించారు.

## ముస్లింలపై సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ,బిసి,ముస్లిం ఫౌండేషన్**




సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ తారీక్‌ఖాద్రీ తదితరులు

**హైదరాబాద్, నవంబర్ 7,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తమ తీవ్రంగా ఖండిస్తున్నామని ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ, బిసి, ముస్లిం ఫౌండేషన్ సభ్యులు అన్నారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మైనార్టీ కమిషన్ సభ్యులు సయ్యద్ తారీక్ ఖాద్రి,ఫౌండేషన్ సభ్యులు పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు చేసింది ఏమీ లేదు అని అన్నారు. స్వాతంత్రానికి పూర్వం ముస్లిం ఉన్న చక్కటి స్థితిగతులు స్వాతంత్రం వచ్చాక కాంగ్రెస్ పాలనలో దిగజారి పోయాయి అన్నారు. మొన్న జరిగిన తెలంగాణ సాధారణ ఎన్నికలలో కేవలం కాంగ్రెస్ అధినాయకులు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పై ప్రేమతోనే ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారు అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి ని పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసే ముఖ్యమంత్రిని మేము ఎంత మాత్రం సహించబోమని ముస్లింలతోనే కాంగ్రెస్ ఉంది. కాంగ్రెస్ తో ముస్లింలు లేరు అని ముఖ్యమంత్రి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గియాసుద్దీన్ అక్బర్, ప్రొఫెసర్ షాహిదా, మాను,ఖుదిసియా,తబస్సుమ్, సభా ఖాద్రి,మోలానా తారక్ ఖాద్రి,సనావుల్లా ఖాన్,ఫారుక్ అలీ, ఖాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 9న 15 భాషల్లో సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు

**సైఫాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త:** ఉక్కు మనిషి, మాజీ ఉపప్రధాని వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర సాంస్కృతిక శాఖ, భారత్ భారతి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన సికింద్రాబాద్ తిరుమలగిరి, లాల్‌బజార్ లోగల అయ్యప్ప దేవాలయంలో 15 భాషల్లో సాంస్కృతిక నృత్యప్రదర్శనలు నిర్వహిస్తున్నామని భారత్ భారతి తెలిపింది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భారత్ భారతి (హైదరాబాద్) సౌత్ ఇంచార్జ్ డా. మీనాక్షి పద్మనాభన్, కార్యదర్శి డా.బృంద, కో-ఆర్డినేటర్లు శశికుమార్, అశోక్ నెడుముడి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ప్రపంచ మలయాళీ కౌన్సిల్ గ్లోబల్ వైస్-చైర్మన్ కన్నట్ సురేంద్రన్, భారత్ భారతి జాతీయ అధ్యక్షుడు వినయ్ పాత్రలై హాజరవుతారని చెప్పారు. ఏక్ భారత్ శ్రేష్ట భారత్‌పేరిట భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో సంస్కృతి, సాంప్రదాయాలు ఈ వేదికపై ప్రదర్శిస్తారని వారు తెలిపారు. భాషలు వేరైనా భారతీయులందరూ ఒక్కటే అని చెప్పడమే భారత్ భారతి ఉద్దేశమన్నారు. అలాగే వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూరైన సందర్భంగా 150 మంది చిన్నారులతో నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని వారు వివరించారు.

## కులాంతర వివాహాలు చేసుకున్నవారికి రక్షణగా చట్టం చేయాలి

**సైఫాబాద్ నవంబరు 7 ప్రభాతవార్త:** కులాంతర, మతాంతర పెళ్ళిళ్లు చేసుకున్నవారికి రక్షణ కల్పిస్తూ ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావాలని కోరుతూ ఈ నెల 9వ తేదీన బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని చయాన్ నెట్‌వర్క్, కుల నిర్మూలన సంఘం, మానవ వికాస వేదిక, కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం, జన విజ్ఞాన వేదిక, మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం తెలిపాయి. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘాల ప్రతినిధులు ఎం.డి. వాహిద్, అసీఫ్ ఎగ్బాల్, స్వరాజ్యలక్ష్మి, సూర్యనారాయణరావు, స్కైలాబ్ బాబు మాట్లాడుతూ ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయితి రాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొంటారని, గౌరవ అతిథులుగా జస్టీస్ టి.రజని, జస్టీస్ డా.జి.రాధారాణి, జస్టీస్ చంద్రయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, ప్రముఖ గాయని విమలక్క తదితరులు పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి కళ్యాణమండపం నుంచి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు కులాంతర వివాహాలు చేసుకున్న జంటలు ర్యాలీ నిర్వహిస్తారని చెప్పారు.

## 16న 'స్ఫూర్తి బాలల పత్రిభోత్సవం-2025'

**సైఫాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల బాలికల్లో దాగి ఉన్న సంగీతం, నృత్యం, మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్, సోలో, డ్యూయేట్, డబుల్స్, గ్రూప్స్, మిమిక్రి, మ్యూజిక్, ఏకపాత్రాభినయం, కరాటే, కుంగ్‌ఫు తదితర స్టేజి పెర్ ఫామింగ్ ఆర్ట్స్‌లలో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 16న 'స్ఫూర్తి బాలల పత్రిభోత్సవం-2025' నిర్వహిస్తున్నామని స్ఫూర్తి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి తెలిపింది. ఈ నెల 16వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు బషీర్‌బాగ్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని, 4 సంవత్సరాల నుంచి 16 ఏళ్ళ లోపు వారు ఈ పోటీలకు అర్హులని, పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికేట్‌తోపాటు గోల్డ్ మేడల్ (గోల్డ్ కోటెడ్) మెమోంటో బహుకరిస్తామని తెలంగాణ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు కృష్ణఆదిశేషు, ప్రముఖ నాట్యగురువు ప్రతిభ, రాజుగౌడ్, సలహాదారు లయన్ పవన్, కోటేశ్వర్‌రావు శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. పూర్తి వివరాలకు 7893940600లో సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని వారు సూచించారు.

## ఘనంగా వందేమాతరం జాతీయ గీతం 150వ వార్షికోత్సవం వేడుకలు



**నేరెడ్ మెట్, నవంబర్ 7.ప్రభాతవార్త :**
జాతీయ గీతం వందే మాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది అందరూ సమిష్టిగా వందే మాతరం గీతాన్ని ఆలపించారు. ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ"వందే మాతరం గీతం భారత స్వాతంత్ర్యోద్యమానికి ప్రేరణగా నిలిచింది. ఇది మన దేశభక్తిని, తల్లి భూమిపట్ల గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది. ఇలాంటి సందర్భాలు యువతలో దేశభక్తిని మరింతగా పెంచుతాయి" అని పేర్కొన్నారు.అలాగే జాతీయ గీతం 150 ఏళ్ల వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా పోలీస్ శాఖ కూడా భాగస్వామ్యం అవడం గర్వకారణమని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని వందే మాతరం గీతానికి గౌరవ సూచకంగా నిలబడి ఆలపించారు.

## అందరికీ స్ఫూర్తి మంత్రం వందేమాతరం గీతం

### -ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి



చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ, సిబ్బంది తదితరులతో కలిసి వందేమాతరం గీతాలాపన చేస్తున్న ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి తదితరులు

**మలక్ పేట ,నవంబర్ 7, ప్రభాతవార్త:**
అందరికీ స్ఫూర్తి మంత్రం వందేమాతరం గీతమని చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి పేర్కొన్నారు. వందేమాతరం గీతాం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐలు, సిబ్బందితో కలిసి ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఎన్నో దేశభక్తి గీతాలు ప్రతిధ్వనించి ప్రజలను జాగృతి పరిచయని, వీటన్నిటిలోనూ అత్యంత ప్రత్యేకమైన గీతం వందేమాతరం గీతం అని తెలిపారు. ఘనమైన భారతదేశ సంస్కృతి, నాగరికతలను చాటి చెప్పే విశిష్టమైన గీతం అని, తరతరాలకు ఉత్తేజపరిచే గీతం వందేమాతరం గీతం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు భారత్, ఎలా కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణ ప్రీమియర్ లీగ్‌లో విద్యార్థుల విజయకేతనం



**తుర్కయంజాల్ నవంబర్7,ప్రభాతవార్త**
నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్, శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు (విద్యార్థుల జట్టు) ఘన విజయం సొంతం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో వారి సమూహ సమన్వయం, శ్రద్ధతో కూడిన ఆట ఆడడం వలన విజయాన్ని సొంతం చేసుకున్నారు. ముఖ్య ఆటగాళ్ళు గెలుపుకు ప్రధాన కారణంగా నిలిచారు. టీమ్ కోచ్ అభినందనలు తెలిపారు. ఈ విజయం వారి క్రీడా ప్రగతికి పెద్ద పీట అవుతుందని డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలియజేశారు.ఈ పోటీ మంచి క్రీడా భావనను నింపి, విజేత జట్టుకు ట్రోఫీ మరియు మెడల్స్ అందజేయడం జరిగింది. ఇది పాఠశాలలకు క్రీడా ప్రోత్సాహన్ని అందించే ఒక గొప్ప కార్యక్ర మంగా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి అరుణ తెలియజేశారు.

## రాచకొండ కమిషనరేట్‌లో వందేమాతర" గీతం 150 ఏళ్ల వేడుకలు



**నేరెడ్ మెట్,రాచకొండ కమిషనరేట్, నవంబర్ 7,ప్రభాతవార్త :**
జాతీయ గీతం వందేమాతర" రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.సీపీ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో కమిషనరేట్ సిబ్బంది సమిష్టిగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ"వందే మాతర" గీతం స్వాతంత్ర్య సమరయోధుల్లో దేశభక్తి భావాన్ని రగిలించిన గొప్ప గేయమని, భిన్నత్వంలో ఏకత్వం స్ఫూర్తిని అందించినదని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న 150వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

## శివదీక్ష బ్రోచర్ ఆవిష్కరణ



శివదీక్షకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,శివస్వామి సతీష్ గౌడ్.

**వనస్థలిపురం. నవంబర్.7.ప్రభాతవార్త.**
తెలంగాణా రాష్ట్ర శివస్వాముల అధ్యక్షుడు, శ్రీ మల్లికార్జున భక్త సమాజం ,ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ అధ్యక్షుడు ముద్ద గౌని సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 41 రోజుల శివ దీక్షకు సంభందించిన బ్రోచర్ ను ఎల్. బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.గత 15 సంవత్సరాలుగా సతీష్ గౌడ్ శివ మాలధారణ ధరించి, తోటి శివస్వాములకు ఆలయంలో సన్నిధానం ఏర్పాటు చేసి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నాడు. ఈ శివదీక్ష 41 రోజుల పాటు క్రమం తప్పకుండా నియమ నిష్టలతో చేస్తూ చివరిరోజు శివస్వాములతో శ్రీశైల మల్లన్న సన్నిధికి కొంతమంది శివభక్తులకు వెళ్లారు.

## తరతరాలకు ఉత్తేజ గీతం వందేమాతరం : ప్రిన్సిపల్ సురేష్ బాబు



దిల్ షుక్ నగర్ సాయి చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న ప్రిన్సిపల్ చల్లగుళ్ల సురేష్ బాబు తదితరులు

**మలక్ పేట, నవంబర్ 7, ప్రభాతవార్త:**
తరతరాలకు ఉత్తేజ గీతం వందేమాతరం గీతమని సాయి చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ చల్లగుళ్ల సురేష్ బాబు పేర్కొన్నారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దిల్ షుక్ నగర్ సాయి చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చల్లగుళ్ల సురేష్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి సామూహిక వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయులలో వందేమాతరం గీతం స్ఫూర్తి నింపిందన్నారు. స్వాతంత్ర ఉద్యమ శ్లోకంగా నిలిచి నేటికీ జాతీయ రాగంగా బాసిల్లుతోందని తెలిపారు. 150 సంవత్సరాల క్రితం ఇదే రోజున కవీంద్రుడు బంకించంద్ర చటర్జీ కలం నుంచి వందేమాతరం గీతం జాలువారిందని వివరించారు. వందేమాతరం గీతం కేవలం గత వైభవ స్మరణ కాదని, ఉజ్వల భవిష్యత్తును సాధించడానికి స్ఫూర్తి, ఉత్సాహాన్ని ఇచ్చే గీతమన్నారు. భారతీయత అనే కోణం నుంచి మన చరిత్ర, సంస్కృతి, విలువలు, సంప్రదాయాలను వీక్షించి, నిరంతరం స్ఫూర్తి పొంది, సదా కార్యచరణలో నిమగ్నం కావాలని ప్రబోధించే దివ్య గానమే వందేమాతరం అని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ఆందోళన



ఆందోళన చేస్తున్న బీసీ సంఘం నాయకులు

**ఎల్.బి.నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త:**
పెండింగులో ఉన్న స్కాలర్షిప్ బకాయిలు మొత్తం వెంటనే చెల్లించాలని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజురీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు సరూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున విద్యార్థులు, బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులు విద్య కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, బడుగు విద్యార్థులకు చదువును దూరం చేసే కుట్రలు ప్రభుత్వం చేస్తున్నదని ఆరోపించారు.బకాయిలు ప్రభుత్వం ఇంకా ఆలస్యం చేస్తే విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. అందుకే స్కాలర్షిప్ బకాయాలు మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలి డిమాండ్ చేశారు. లేని పక్షంలో లక్షలాది మంది విద్యార్థులతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతాయని హెచ్చరించారు. ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాల వల్ల 14 లక్షల మంది చదువుకోలేక రోడ్ల మీదకు వస్తున్నారన్నారు. బడ్జెటు విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, సమస్యను పక్కదారి పట్టించడానికి విజిలెన్స్ దాడులు జరుపుతున్నారని విమర్శించారు. ప్రతి దశలో ముఖ్యమంత్రులు మారినప్పుడల్లా ఈ స్కీము అమలుకు ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. బడ్జెటు లేకపోతే మూసి సుందరికరణకు లక్షా 50 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం ఎలా ప్రకటించారని ప్రశ్నించారు.

## దేవాలయంలో చోరీకి పాల్పడిన నిందితులను అరెస్టు చేయాలని బిజెపి ఆందోళన



ఐఎస్ సదన్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న కార్పొరేటర్లు, బీజెపి నాయకులు

**సైదాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ చౌరస్తాలోని శివాలయంలో హుండీని పగులగొట్టి చోరీకి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఐఎస్ సదన్ చౌరస్తాలో అందోళన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు జంగం శ్వేత మధుకర్‌రెడ్డి, కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి మధుసూధన్‌రెడ్డి, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు నిరంజన్ యాదవ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయలపై దాడులు, దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు. శివాలయంలో చోరీకి పాల్పడిన నిందితుల సిసి పుటేజిలు లభ్యమైనా వారిని ఇంకా ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, దేవాలయాలపై దాడులను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కూసూరు సహదేవ్ యాదవ్, సీనియర్ నాయకులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, జంగం మధుకర్‌రెడ్డి, వీరేందర్ యాదవ్, సురేందర్‌రెడ్డి, శ్రీనాథ్. మధుసూధన్‌రెడ్డి, పండరి, అమర్నాథ్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి శ్రీకాంత్‌రెడ్డితో పాటు విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ చౌరస్తాలో పోలీసుల వందేమాతరం గీతాలాపన



ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో వందేమాతరం గీతాలాపన చేస్తున్న సిఐ భాస్కర్ తదితరులు



ఉప్పల్ చౌరస్తాలో వందేమాతరం గీతాలాపన చేస్తున్న ట్రాఫిక్ సిఐ జి.నాగరాజు తదితరులు

**ఉప్పల్, నవంబరు 7 ప్రభాతవార్త :** జాతీయ గీతం వందే మాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో సిఐ భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు పోలీసులు వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా సిఐ భాస్కర్ మాట్లాడుతూ వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయ్యిందని, దేశం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. వందే మాతరం ఏ ఒక్క మతం కోసమో, ప్రాంతం కోసమో రాసిన గీతం కాదని. ఇది సమస్త భారతీయుల ఐక్యతకు పతాకమన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ మాధవరెడ్డి, పలువురు పోలీసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఉప్పల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో..**
వందేమాతరం గీతం రచించి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా రాచకొండ కమీషనర్ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ డిసిపి డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయగీతం వందేమాతరం గీతాలపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిసిపి డి.శ్రీనివాస్ తోపాటు, ఎడిసిపి లక్ష్మి, ట్రాఫిక్ ఎసిపి ఎంవీ శ్రీనివాస్, ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి.నాగరాజు, మల్లేష్ ఉప్పల్ సిఐ భాస్కర్ పలువురు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ బెంగాలి కవి బంకిం చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం జాతి విముక్తికి మహా యంత్రంగా పని చేసిందన్నారు. వందే మాతరం గీతం భారతమాత యొక్క దివ్య రూపాన్ని ప్రజల కళ్లకు చూపించిందన్నారు. దేశం పట్ల అంకితభావం, క్రమశిక్షణ మరియు కర్తవ్యాన్ని పాటించడానికి మనం తీసుకున్న ప్రతిజ్ఞ అన్నారు. ఉప్పల్ చౌరస్తాలో వాహనదారులు కూడా జాతీయగీతాలనలో చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వాహనదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత చొరవతో బాలాపూర్‌లో బోర్‌వెల్ సమస్య పరిష్కారం



డీప్ బోర్‌వెల్‌కు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను ప్రారంభించిన బాల్‌నింగని జంగయ్య: చిత్రంలో బాలాపూర్ ఓల్డ్ విలేజ్ మహిళలు తదితరులు ఉన్నారు.

**సరూర్‌నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ గ్రామంలో స్థానిక దళిత కాంగ్రెస్ నేత బాల్‌నింగని జంగయ్య చొరవతో పాడైన డీప్ బోర్‌వెల్ మరమ్మతులకు నోచుకుంది. తద్వారా బోర్‌వెల్ మోటార్ ద్వారా నీటి సరఫరా పునః ప్రారంభమై ఇబ్బందులు తీరడంతో స్థానిక బస్తీ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేషన్‌కు సంబంధించిన 15వ డివిజన్ బాలాపూర్ గ్రామంలో గత రెండు నెలల నుండి బోర్‌వెల్ పని చేయకపోవడంతో స్థానిక బస్తీవాసులు నీటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. అయితే బోర్‌వెల్ మరమ్మతులను అధికారులు గానీ మరెవరు గానీ పట్టించుకోకపోవడంతో స్పందించిన స్థానిక కాంగ్రెస్ నాయకుడు, టిపిసిసి ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షుడు బాల్‌నింగని జంగయ్య మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కెఎల్ఆర్ దృష్టికి తెచ్చారు. దీంతో ప్రజల సమస్యలను తీవ్రంగా పరిగణించిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి బడంగ్‌పేట్ మున్సిపల్ కమీషనర్, డిఇఇలను తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు పాడైన బోర్‌వెల్ మరమ్మతులకు నోచుకుంది. అయితే శుక్రవారం బస్తీవాసులు, మహిళల సమక్షంలో మరమ్మతులు జరిగిన బోర్‌వెల్ ద్వారా బాల్‌నింగని జంగయ్య నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ మేరకు స్థానికులు హర్షం వ్యక్తం చేసి జంగయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు క్యారగారి శ్రీధర్, పార్టీ సీనియర్ నాయకులు నీరుడి శ్రీరాములు, కప్పాటి ఆంజనేయులు, పగడాల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి ఆసుపత్రి ముందు గొడవ

### ...ఇద్దరు యువకుల అరెస్ట్.

**వనస్థలిపురం. నవంబర్.7.ప్రభాతవార్త :**
ఆసుపత్రి ముందు మద్యం సేవించి ,ఆసుపత్రి సిబ్బంది తో ఘర్షణకు దిగి ఓ వ్యక్తిని కత్తి తో పొడిచిన సంఘటన గురువారం రాత్రి వనస్థలిపురం పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం యశోధర నగర్ కాలనీలో జెమ్ కిడ్నీ సెంటర్ ఉంది. గురువారం రాత్రి 9 గంటల సమయంలో గుంటి జంగయ్య నగర్‌కు చెందిన రితేష్(20),మణి(20),అభిరామ్ అనే యువకులు జెమ్ కిడ్నీ ఆసుపత్రి ముందుగల మైదానంలో మద్యం సేవిస్తున్నారు. ఇది గమనించిన ఆసుపత్రి సిబ్బంది విద్యాసాగర్,వేణుగోపాల్ లు యువకుల దగ్గరకు వెళ్లి ఇక్కడ మద్యం సేవించవద్దని చెప్పారు.దీంతో యువకులు మద్యం మత్తులో ఆసుపత్రి సిబ్బంది పై దాడి చేసి విద్యాసాగర్ ను కత్తి తో పొట్టలో పొడిచి పారిపోయారు. గాయపడిన విద్యాసాగర్ అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఆసుపత్రి సిబ్బంది ఫిర్యాదుతో వనస్థలిపురం పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి ,జరిగిన విషయం తెలుసుకున్నారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం రితిష్, మణి ని అరెస్టు చేసి రమాండ్ కు తరలించినట్లు ఎస్.ఐ. గిరీష్ తెలిపారు. మిగిలిన ఇద్దరు యువకులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## వందేమాతరంపై డిగ్రీ కళాశాలలో సామూహిక గానం



కార్యక్రమంలో మాట్లాడుతున్న హితేంద్ర కుమార్

**హయత్‌నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త :**
వందే మాతరం రచనకు150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగ హయత్ నగర్ లోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్, ఎన్సిసి ఆధ్వర్యంలో శుక్రవారం వందే మాతరం సామూహిక గానం నిర్వహించారు. ఈ సందర్భంగా చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ఆర్ట్ కల్చర్, మెంటల్ వెల్ బీయింగ్ ఇన్సైట్స్ ఫ్రమ్ బెంగాల్ అండ్ తెలంగాణ ట్రేడిషన్స్ అంశంపై అతిథులు ఉపన్యసించారు. కార్యక్ర మంలో రబీంద్ర భారతి యూనివర్సిటీ, కోల్‌కతా కు చెందిన ప్రొ.హితేంద్ర కుమార్ పటేల్, సిధో కాన్హో బిర్సా యూనివర్సిటీ డా.నందితా బెనర్జీ లు బెంగాల్ -తెలంగాణ సంస్కృతుల మధ్య ఉన్న కళాత్మక, చారిత్రక, మానసిక అనుబంధాలను వివరించారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానా లిచ్చారు. అనంతరం విద్య సేవరత్న, విద్యాభిమాని, ఉపాధ్యాయుడు శ్రీ నక్క శ్రీనివాస్ యాదవ్ అతిథులను ఘనంగా సన్మానించి భగవద్గీత అంద జేశారు. కార్యక్రమంలో చరిత్ర విభాగ అధ్యాప కులు ప్రొ. గంగాధర్, ప్రొ. నాగేందర్, డా. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయం ఖాయం



ప్రచార నిర్వహిస్తున్న దేవ భాస్కర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త:**
జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ విజయం ఖాయమని మహేశ్వర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టిపిసిసి సభ్యులు దేవ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలిపే లక్ష్యంగా నియోజకవర్గంలోని సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడలోని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న దేవ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపలేరు అన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సిహెచ్.యాదయ్య, గోపాల్‌రెడ్డి, స్వామినాయక్, బాలకృష్ణ, రాకేష్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో కార్పొరేటర్ కక్కిరేణి చేతన పర్యటన



హబ్సిగూడ పి అండ్ టి కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన తదితరులు

**ఉప్పల్, నవంబరు 7 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని పి అండ్ టి కాలనీలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన అధికారులతో కలిసి పర్యటించారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి సిసి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పి అండ్ టి కాలనీలో కొత్త సిసి రోడ్డు వేయాలని, విద్యుత్ సమస్య ఉందని, వీధిదీపాలు సక్రమంగా రావడం లేదని పలువురు ఫిర్యాదు చేశారు. దీనిపై కార్పొరేటర్ చేతన స్పందిస్తూ పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ నాగమణి, ఎలక్ట్రికల్ ఎడిఇ దశరథ్, లైన్ మెన్ ప్రవీణ్, బిజెపి నేతలు బొమ్మగోని రఘుపతి గౌడ్, అల్కాపురి సురేష్, కట్ట భాస్కర్, స్థానిక నేతలు ఉప్పలయ్య, నర్సింహ్మా, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ



రామంతాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ సీనియర్ నేత గంధం నాగేశ్వర్‌రావు తదితరులు

**రామంతాపూర్, నవంబరు 7 ప్రభాతవార్త :**
నిరుపేద విద్యార్థులకు చేయూత అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన జన్మదినం సందర్భంగా రామంతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, ప్యాడ్లు, పెన్నులు తదితర వస్తువులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదల కోసం పాటుపడే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ప్రజల కోసం తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు శ్రీకాంత్ గౌడ్, మనీష్, మద్దూరి శ్రీనివాస్, రవి, గౌతమ్, నవీన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుకోసం పెద్దఅంబర్ పేట నాయకుల ఇంటింటి ప్రచారం



రహ్మత్ నగర్ ప్రచారంలో జైపాల్ రెడ్డి

**హయత్ నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త:**
జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా బాటసింగారం సొసైటీ చైర్మన్, పార్టీ పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి శుక్రవారం రహ్మత్ నగర్ లో ప్రచారం నిర్వహించారు. నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## వందేమాతరం అజరామరమైన దేశభక్తి గీతం



కార్యక్రమంలో పాల్గొన్న ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త:** వందేమాతరం గేయం 150 వసంతాలు పూర్తి చేసుకోవడం గర్వంగా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఐటిడిఈఎస్ కోపరేటివ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వందేమాతరం గేయం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిలుక ఉపేందర్‌రెడ్డి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం 1875లో బంకిమ్ చంద్రచట్టర్జీ రచించిన వందేమాతరం మనకు అజరామరమైన దేశభక్తి గీతంగా మారిందన్నారు. వందేమాతరం అంటే మాతృభూమికి వందనం, నమస్కారం ఇది కేవలం ఒక పదం కాదు, ఇది భారత దేశ ఆత్మ, మన గర్వం, మన దేశప్రేమకు ప్రతీక ఈ గీతం మన స్వాతంత్ర్య పోరాట యోధుల రక్తంలో ఉప్పెన తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్రీ రామారావు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఆంజనేయప్రసాద్, శంకర్, శ్రీనివాస్, శేఖర్, సైదయ్య, వెంకటేశ్వర్లు, నీలిమ, అర్చన, సురేఖ, పెద్దపూర సైదులు, విప్లవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం



ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు దృశ్యం.

**ఉప్పల్, నవంబరు 7 ప్రభాతవార్త :** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ సిరి మల్టీస్పెషాలిటీ డెంటల్ క్లినిక్ సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డా.సౌజన్య విద్యార్థులకు పలు సూచనలు చేశారు. దంతాలను ఎలా పరిశుభ్రం చేసుకోవాలో డెమో ప్రదర్శన ద్వారా చూపించారు. దంత సంరక్షణ చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా.ఎన్ రాజశ్రీ మాట్లాడుతూ రోజుకు రెండుసార్లు పండ్లు తోమడం అలవాటు చేసుకోవాలని సూచించారు. దంత సమస్యలను నివారించడం, నిర్ధారించడం, సత్వర చికిత్సను పొందడం అవసరం అన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ మానవునికి సోకే అన్ని రోగాలకు కారణం దంతాలు, నోరు అన్నారు. దంతాలను రక్షించుకుంటే అన్ని అవయవాలు రక్షించుకోవచ్చాన్నారు. అంతకు ముందు డిగ్రీ కళాశాల విద్యార్థులు వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ క్లబ్ కన్వీనర్ డా.ఎ.రవిప్రసాద్, అకాడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత, డా.ఎస్ యమునారాణి, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు,స్రవంతి, శ్రీలత, అనూష అధ్యాపకులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం సిఐటియు పోరాటం



మంత్రాల చెరువు వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించిన రుద్రకుమార్, దాసరి బాబు, యాదగిరి చారి తదితరులు

**సరూర్‌నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త:** సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కుల కోసం ఏ రాజకీయ పార్టీ గానీ ఏ కార్మిక సంఘం గానీ చేయని విధంగా సిఐటియు రాజీలేని పోరాటం చేస్తున్నదని రంగారెడ్డి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు రుద్రకుమార్ స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్‌పేట్ మంత్రాల చెరువు సమీపంలోని స్ట్రీట్ వెండర్స్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద శుక్రవారం జరిగిన బాలాపూర్ మండల సిఐటియు సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సిఐటియు నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులను ఏకతాటిపైకి తెచ్చి వారి హక్కులను కాపాడడానికి సిఐటియు కృషి చేస్తున్నదని ఆయన అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నదని పేర్కొన్నారు. ఈ నెల 10, 11 తేదీల్లో కాటేదాన్ పారిశ్రామిక వాడలో జరిగే సిఐటియు రంగారెడ్డి జిల్లా మహాసభలను కార్మికులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

**మీర్‌పేట్ కార్పొరేషన్ సిఐటియు కన్వీనర్‌గా దాసరి బాబు**
**సరూర్‌నగర్, నవంబర్ 7 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీ కన్వీనర్‌గా దాసరి బాబు ఎన్నికయ్యారు. గత రెండు దశాబ్ధాలుగా కార్మికులకు అండగా నిలుస్తూ వారి హక్కుల కోసం పోరాడుతున్న మీర్‌పేట్ పాత గ్రామానికి చెందిన బాబును బాలాపూర్ మండల సిఐటియు సర్వసభ్య సమావేశంలో మీర్‌పేట్ కార్పొరేషన్ సిఐటియు కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా సభ్యులుగా సీనియర్ నాయకుడు యాదగిరిచారి, కిషన్, వెంకయ్య, విజయ్, రమేష్, మాధవరెడ్డి, సత్యం, మోహన్, వేణు, సిహెచ్ యాదయ్య, జగన్, భారతమ్మ, గిరి, ప్రభాకర్, అంజూర, ధనుంజయ, భాగ్యలక్ష్మి, మరో ఇద్దరిని కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

**బడంగ్‌పేట్ కార్పొరేషన్ కన్వీనర్‌గా శేఖర్ యాదవ్**
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీ కన్వీనర్‌గా శేఖర్ యాదవ్, సభ్యులుగా చిన్నబాబు, శ్యామ్, కౌసల్య, అనూరాధ, నర్సింహ, బాలరాజ్, ధనలక్ష్మి, శ్రీను, నిర్మల, యాదగిరి, మరో ఇద్దరిని కో-ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.